క్లుప్తంగా

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

ఒంగోలు: మహిళలకు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి, రాష్ట్రమంత్రులు డాక్టర్ ఆదిమూలపు సురేష్, మేరుగు నాగార్జున, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ప్రభుత్వ విప్ , రీజనల్ కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నాయకులు శిద్దా రాఘవరావు, తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు శిద్దా సుధీర్‌కుమార్‌లు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఒంగోలు సెంట్రల్: వైఎస్సార్ పబ్లిక్ ట్రాన్స్‌ఫోర్ట్ డిపార్ట్‌మెంట్ (పీటీడీ) ఆధ్వర్యంలో మహా శివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఒంగోలు డిపో బస్టాండ్‌లో కోటప్ప కొండకు వెళ్లే భక్తులకు అల్పాహారం పంపిణీ చేస్తారని వైఎస్సార్ పీటీడీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రాధా క్రిష్ణ తెలిపారు. ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభిస్తారని చెప్పారు. రీజనల్ మెనేజర్ సుధాకర్, డిపో మెనేజర్ శ్రీనివాస్‌లు పాల్గొంటారని అవకాశాన్ని భక్తులు ఉపయోగించుకోవాలని కోరారు.

ప్రవేశ పరీక్ష హాల్ టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకోండి

ఒంగోలు సెంట్రల్: బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల్లో 2024--25 విద్యా సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్మీడియెట్ ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు వెబ్ సైట్‌లో హాల్ టికెట్స్ అందుబాటులో ఉన్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా కోఆర్డినేటర్ డీ జయ తెలిపారు. 5వ తరగతి విద్యార్థులకు ఈనెల 10వ తేదీ ఉదయం పది గంటల నుంచి 12 గంటల వరకు, ఇంటర్మీడియెట్ విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుంచి 5 గంటలకు వరకు జరుగుతుందని చెప్పారు. విద్యార్థులు తప్పనిసరిగా హాల్ టికెట్స్, ఒరిజినల్ ఆధార్ కార్డు, జిరాక్స్ కాపీలతో పరీక్ష కేంద్రానికి అరగంట ముందుగా చేరుకోవాలని కోరారు.

ఉల్లాసంగా ఆసరా సంబరాలు



మహిళలకు చెక్కులు అందిస్తున్న బాలినేని



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలినేని,ఒడా చైర్మన్ శింగరాజు మీనావెంకట్రావు

ఒంగోలు రూరల్: పేద, బడుగు అభివృద్ధే వారి సంక్షేమమే జగనన్న అజెండా అని మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. కరవది జెడ్పీహైస్కూలు గ్రౌండ్స్‌లో మండల స్థాయి జగనన్న ఆసరా సంబరాలు గురువారం జరిగాయి. అన్ని గ్రామాల వీవోఏలు, డ్వాక్రా లీడర్లు, డ్వాక్రా మహిళలు ఈ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పొగాకు బోర్డు ఉత్పత్తిదారుల సమాఖ్య చైర్మన్ వాకా బసివిరెడ్డి కరవది గ్రామ కార్యదర్శి పి.శ్రీనివాస్ కన్వీనర్‌గా వ్యవహరించిన కార్యక్రమంలో బాలినేని మాట్లాడుతూ జన్మభూమి కమిటీలు గత ప్రభుత్వంలో ప్రభుత్వాన్ని ఇష్టారాజ్యంగా మార్చివేసి ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరించారన్నారు. త్వరలో ఉలిచి, కరవది లేఅవుట్లకు నిధులు కేటాయించి పూర్తి చేస్తామన్నారు. ఆరోసారి తనను గెలిపించాల్సిందిగా కోరారు. తాను లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి జోక్యం చేసుకోలేదని కుల, మత, వర్గ రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారికే ఎంపిక జరిగేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చానన్నారు. కరవది చెరువు అభివృద్ధికి రూ.20 లక్షలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, చుండూరి రవిబాబు, ఎంపీపీ మల్లిఖార్జునరెడ్డి, కరవది సొసైటీ చైర్మన్ వాకా కృష్ణారెడ్డి, ఎంపీటీసీ మన్నె శ్రీనివాసరావు, సర్పంచ్ కోటేశ్వరరావు, వాకా బసివిరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఈవోఆర్డీ మారెడ్డి రమణమ్మ, మాజీ వైస్ ఎంపీపీ రమేష్‌బాబు, మాజీ వైస్ ఎంపీటీసీ జాజుల శ్రీనివాస్, సోమశేఖర్ ప్రసంగించారు. అనంతరం బాలినేని రెడ్డిపాలెం వద్ద రూ.15 లక్షలతో నిర్మిస్తున్న డ్రైనేజీకి శంకుస్థాపన చేశారు. ముక్తినూతలపాడులో రాయపాటి అంకయ్య, రాయపాటి వెంకటేశ్వర్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.

యోగా, వ్యాయామ కళాశాలల ప్రారంభం

ఒంగోలు సబర్బన్: నగర ప్రజలకు ఆరోగ్యాన్ని, ఆనందాన్ని పంచేందుకు ఏర్పాటు చేసిన యోగాశాల, వ్యాయామ శాలలను మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి గురువారం ప్రారంభించారు. స్థానిక మామిడిపాలెం సమ్మర్ స్టోరేజీ ట్యాంకు వద్ద, పరిసరాల్లో చేసిన అభివృద్ధి పనులను బాలినేని ఒంగోలు నగర ప్రజలకు అంకితం చేశారు. ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నిధులు రూ.2.42 కోట్ల పనులను ఆయన ప్రారంభించారు. ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నిధులతోనే ముంగమూరు రోడ్డు జంక్షన్‌లో డివైడర్లను కూడా సుందరీకరించామని దానిని కూడా జాతికి అంకితం చేస్తున్నామన్నారు. మామిడిపాలెం చెరువు కట్ట వద్ద నుంచి గద్దలగుంట వరకు రూ.20 లక్షలతో విస్తరించనున్న తారు రోడ్డు నిర్మాణానికి కూడా భూమి పూజ చేశారు. మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, ఒుడా చైర్మన్ శింగరాజు మీనా కుమారి వెంకట్రావు, మేయర్ గంగాడ సుజాత, బాలినేని సతీమణి శచీదేవి, డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవ రావు, కార్పొరేటర్ తాడి కృష్ణలత, వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు తమ్మినేని మాధవి, హెల్ప్ సంస్థ ఎండీ బీవీ సాగర్‌తో పాటు పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

బూటకపు మాటలకే పరిమితం



మాట్లాడుతున్న షేక్ మున్న తదితరులు

ఒంగోలు: కాలం మారుతున్నా.. టీడీపీ తీరు మాత్రం మారడంలేదని, కేవలం బూటకపు మాటలతో ప్రజలను నమ్మించి ఓట్లు కొల్లగొట్టాలనే ఆలోచనతోనే ఉండటం దురదృష్టకరమని వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ నగర అధ్యక్షుడు షేక్ మున్నా విమర్శించారు. గురువారం సాయంత్రం స్థానిక వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో మాట్లాడారు. షాదీఖానాను శాసనసభ్యుడు బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రారంభించడంపై దామచర్ల జనార్దన్‌రావు చేస్తున్న వ్యాఖ్యల్లో వాస్తవాన్ని ప్రజలు గమనించాలన్నారు. 2002లో బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రతిపక్ష ఎంఎల్‌ఏగా ఉండి , షాదీఖానాకు స్థలం కేటాయించాలని కోరుతూ అప్పటి ఎంపీ కరణం బలరామకష్ణమూర్తికి లేఖ రాశారన్నారు. అయితే అప్పటికి మంత్రిగా ఉన్న దామచర్ల ఆంజనేయులు మంత్రిగా కార్యక్రమానికి హాజరై శంకుస్థాపన చేశారన్నారు. కానీ టీడీపీ హయాంలో నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. దీంతో 2004లో వైఎస్సార్ గెలిచిన తరువాత ఆయన చేత బాలినేని శంకు స్థాపన చేయించి రూ. 75లక్షలు మంజూరు చేయించారన్నారు. వైఎస్సార్ మరణం తరువాత దానిని పట్టించుకోలేదని, దీంతో 2014-19 మధ్య టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత దామచర్ల జనార్దన్‌రావు కేవలం రూ. 1.50 కోట్లు మాత్రమే కేటాయింపజేశారన్నారు. కనీస వసతులు లేకుండా ఎన్నికల ముందు హడావిడిగా ప్రారంభించుకున్నారన్నారు. కానీ 2019 లో మరలా వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావడంతో బాలినేని స్వయంగా దానిపై పర్యవేక్షణ చేసి షాదీఖానాకు మరలా రు4,43,60,000 మంజూరు చేయించారన్నారు. దీంతో షాదీఖానాలో నేడు అన్ని వసతులు సమకూరాయని, నేడు వివాహాలు చేసుకునందుకు అన్ని వసతులు సమకూరాయన్నారు. ఇంకా రూ. 40 లక్షలు వ్యయంతో మరిన్ని హంగులు కల్పించేందుకు కూడా నిధులను కేటాయింపజేస్తామని హామీ ఇచ్చి ఆయన ప్రారంభించడం జరిగిందన్నారు. ఒంగోలు మండల సోషల్ మీడియా కన్వీనర్ జుబేర్, మైనార్టీ సెల్ నగర ఉపాధ్యక్షులు అమీర్ (నాయక్), ప్రధాన కార్యదర్శి షేక్ జాని, ఉపాధ్యక్షుడు అబిదుల్లా పాల్గొన్నారు.

స్త్రీ శక్తికి ఎదురులేదు

- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ ముందస్తు కార్యక్రమాలు

ఒంగోలు: అంతర్జాతీయ మహిళా దినం ముందస్తు వేడుకలు నగరంలోని పలు కాలేజీల్లో గురువారం ఘనంగా జరిగాయి. స్థానిక డీఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కళ్యాణి, ఐక్యుఏసీ కోఆర్డినేటర్ కుసుమకుమారి మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని ఆకాంక్షించారు.

ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో..

ప్రతి మహిళకు ఆత్మ విశ్వాసం ఎంతో అవసరం అని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ మారెడ్డి అంజిరెడ్డి అన్నారు. రిజిస్ట్రార్ బి.హరిబాబు, విశిష్ట అతిథి కొండా జయంతి సోషల్ సైన్స్ అండ్ మేనేజ్‌మెంట్ డీన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలామణి, ఏకేయూ కాలేజీ ప్రిన్సిపాల్ జి.రాజమోహన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.నిర్మలామణి, ఏకేయూ పాలకమండలి సభ్యులు డాక్టర్ డి.కళ్యాణి, డాక్టర్ కె.పద్మావతి, డాక్టర్ కె.అనీలాకుమారి పాల్గొన్నారు.

పేస్ కాలేజీలో..

స్థానిక పేస్ ఇంజినీరింగ్ కాలేజీలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలోగురువారం ఘనంగా జరిగింది. ఆరిజన్ ఫౌండర్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జ్యోత్స్న రామిశెట్టి, కాలేజీ సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, ఏడీ డాక్టర్ వీరాంజనేయులు పాల్గొన్నారు.

రైజ్ కాలేజీలో..

ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ ఎ.చైతన్యా రెడ్డి, ఒంగోలు బార్ అసోసియేషన్ ఎస్.ధనలక్ష్మి, సీఈవో రొండా నాగలక్ష్మి మాట్లాడారు. రాగ చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక, కాలేజీ డైరెక్టర్ డాక్టర్ ఏవీ భాస్కరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ సుబ్రహ్మణ్యం, రాగ కమిటీ కోఆర్డినేటర్స్ సురేఖ, శిరీష, స్రవంతి పాల్గొన్నారు.

ఒంగోలు మెట్రో: స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని మహిళాభ్యుదయ సమితి కార్యాలయ ఆవరణలో మహిళాభ్యుదయ సమితి అధ్యక్షురాలు, నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ ప్రసంగించారు. సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఫర్ శక్తి వన్ స్టాఫ్ సెంటర్ తరఫున జ్యోతి సుప్రియ, డాక్టర్ చాపల శాంతకుమారి, డాక్టర్ నూనె అంకమ్మరావు, డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ,అన్నమనేని అంజమ్మ పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో శ్రీసరస్వతి సత్తా

ఒంగోలు: జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో ప్రకాశం జిల్లాలో ప్రథమ స్థానం తమదే అని శ్రీసరస్వతి విద్యాసంస్థల చైర్మన్ ఆవుల రమణారెడ్డి అన్నారు. గురువారం జేఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాలు (పేపర్-2) విడుదల కావడంతో సాయంత్రం కాలేజీ ఆవరణలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయనతోపాటు డైరెక్టర్లు ఎ.గణేష్‌రెడ్డి, ఎ.గంగా శంకరరెడ్డి, సీఈవో ఎన్‌వీ సురేష్, డీన్స్, ప్రిన్సిపాళ్లు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

ఉత్తమ ర్యాంకుల ఖిల్లా శ్రీప్రతిభ

జేఈఈ మెయిన్స్‌లో తమ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారని శ్రీప్రతిభ విద్యా సంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ మేరకు కాలేజీలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించి సంబంధిత వివరాలను ఆయన మీడియాకు వెల్లడించారు. వైస్ చైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సీఈవో నల్లూరి జయప్రకాష్ నారాయణ తదితరులు అభినందించారు.

తల్లిదండ్రుల ఆకాంక్ష నెరవేర్చాలి



భోజనం రుచిచూస్తున్న బత్తుల పద్మావతి

ఒంగోలు: చిన్నారులు కష్టపడి చదివి తల్లి దండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బి.పద్మావతి అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. నేడు ప్రభుత్వం జగనన్న గోరు ముద్దలో సమతుల్యతతో కూడిన పౌష్టికాహారాన్ని అందిస్తుదని, కనుక మధ్యాహ్న భోజనాన్ని స్వీకరిస్తూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఎంఈవో 2 సరస్వతి, పాఠశాల హెచ్‌ఎం జి.కష్ణకుమారి పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు సన్మానం

మద్దిపాడు: మండల కేంద్రం మద్దిపాడు ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో 8వ తేదీ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులు, వైస్ ఎంపీపీని గురువారం సన్మానించారు. డాక్టర్ ఆనందమోహన్ లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్స్ పాటలు, డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. వైస్ ఎంపీపీ మోరబోయిన విజయలక్ష్మి, ఆసుపత్రి డాక్టర్‌లు ఆనందమోహన్, డాక్టర్ వినీల చౌదరి, డాక్టర్ శిరీష, పీహెచ్‌ఎన్ పద్మావతి, హెచ్‌వీలు నాగరాజ, సీతమ్మ, స్టాఫ్ నర్స్ రాణి, ఫార్మసిస్ట్ శాంతిప్రియ సూపర్‌వైజర్ బాల కోటయ్య, డీఈఓ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

సిద్ధం సభ విజయవంతం చేయాలి

కొత్తపట్నం: ఈ నెల 10న మేదరమెట్లలో జరిగే సిద్ధం సభను విజయవంతం చేయాలని జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ళ రవీంద్ర రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చెరుకూరి వీరరాఘవరావు పిలుపునిచ్చారు. గురువారం వారు మాట్లాడుతూ మండలంలో 5 వేల మందికి తగ్గకుండ రావాలని తెలిపారు. అంతా ఐక్యంగా పనులు చేద్దామన్నారు. యల్లమంద రెడ్డి, పిచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ బలగాని శ్రీనివాసరావు, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

స్నేహితునికి ఆర్థిక సాయం

నాగులుప్పలపాడు: చిన్ననాటి స్నేహితుడు అనారోగ్యానికి గురవడంతో అతని ఆరోగ్య స్థితిని తెలుసుకున్న మిత్రులు ఆర్థిక సాయం అందించారు. ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన తెలగతోటి ఆనందరావుకు పక్షవాతం వచ్చి కుటుంబ పోషణ కష్టతరం కావడంతో పాటు మందులకు కూడా ఇబ్బందిగా మారింది. దీంతో 10వ తరగతి చదివిన 1988-89 బ్యాచ్ మిత్రులు రూ.70 వేలు గురువారం అందజేసి తామంతా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తెలగతోటి శామ్యూల్, పావులూరి సుబ్బారావు, వజ్రం బాబు తదితరులున్నారు.

సేవా దృక్పథం ఎన్‌ఎస్‌ఎస్ లక్ష్యం

ఒంగోలు: సేవా దృక్పథంతో పనిచేసినప్పుడే ఎన్‌ఎస్‌ఎస్ లక్ష్యం నెరవేరుతుందని, ఇందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఎన్‌ఎస్‌ఎస్ అధికారి డాక్టర్ పి.అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో ఏకేయూ పరిధిలో గుర్తింపు పొందిన కాలేజీల్లోని ఎన్‌ఎస్‌ఎస్ అధికారులకు నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఏకేయూ వీసీ ప్రొఫెసర్ మారెడ్డి అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రతి కాలేజీలో కనీసం వందమంది విద్యార్థులతో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఏర్పాటుచేయడం ద్వారా న్యాక్ కమిటీలో కనీసం వంద పాయింట్లు పొందే అవకాశం ఉందన్నారు. రిజిస్ట్రార్ బి.హరిబాబు, ఎన్‌ఎస్‌ఎస్ విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్షప్రీతమ్ దేవ్ కుమార్, ఏకేయూ ప్రిన్సిపాల్ జి.రాజమోహన్ పాల్గొన్నారు.

నేటి నుంచి నాగేశ్వరస్వామి మహోత్సవాలు

కొత్తపట్నం: మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని కొత్తపట్నంలో కొలువై ఉన్న శ్రీంగా పార్వతీ సమేత నాగేశ్వరస్వామి దేవస్థానంలో శివరాత్రి మహోత్సవాలు శుక్ర, శనివారాల్లో నిర్వహించనున్నట్లు ఎండోమెంట్ ఈవో సుబ్రహ్మణ్యం, ఆలయ కమిటీ చైర్మన్ పురిణి రామలింగారెడ్డి తెలిపారు. చైర్మన్ రామలింగారెడ్డి పర్యవేక్షిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాని కోరారు.

సామాజిక న్యాయం పాటించే పార్టీలకే బీసీల ఓట్లు

ఒంగోలు: సామాజిక న్యాయం పాటించే పార్టీలకే బీసీల ఓట్లు అని ఏపీ బీసీ సంక్షేమ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు అన్నారు. గురువారం స్థానిక బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓట్లు మనవి.. సీట్లు మరొకరికా అంటూ ప్రశ్నించారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే బీసీల ఆలోచన విధానంలో మార్పు రావాలన్నారు. తద్వారా అన్ని రాజకీయ పార్టీల్లో మార్పు వస్తుందన్నారు. రాష్ట్రంలో 141 బీసీ కులాల జనాభా 54 శాతంగా ఉందన్నారు. బీసీలకు సీట్లు కేటాయించడంలో రాజకీయ పార్టీలు దోబూచులాడుతున్నాయని, బీసీలు ఐక్యం కావాలన్నారు. గుంటూరులో నిర్వహించే రాష్ట్రస్థాయి బీసీల రాజకీయ ప్లీనరీకి జిల్లాల నుంచి భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బలగాని ఆంజనేయులు, రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షుడు గుర్రం ద్వారకా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి మేరుగు



చిన్నంగారి పట్టపు పాలెంలో కాపులతో మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున

నాగులుప్పలపాడు: గంగపుత్రులు మాట ఇస్తే నిలబడే తత్వం కలిగిన వారని, అలాంటి వారికి సేవకుడిగా పనిచేస్తానని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి మేరుగు నాగార్జున అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తకోటలో బీటీ రోడ్డు నిర్మాణం కోసం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం వినోదరాయునిపాలెంలో సర్పంచ్ ఘట్టమనేని అశోక్, గ్రామ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఎన్‌ఆర్‌జీఎస్ నిధులతో గ్రామంలో ఏర్పాటు చేసే సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అలాగే కనపర్తి గ్రామంలో శ్రీ ఏలేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం రెడ్డిపాలెంలో కార్యకర్తల పరిచయం చేసుకున్నారు. న్నంగారి పట్టపుపాలెంలోని రామాలయంలో ప్రత్యేక పూజల అనంతరం మాట్లాడుతూ మత్స్యకార కులాలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఎన్నడూ లేనంత గుర్తింపు తెచ్చి, వారి అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. రాజ్యసభకు మత్స్యకార కుటుంబానికి చెందిన మోపిదేవి వెంకటరమణకు అత్యంత ప్రాధాన్యత కల్పించారన్నారు. గతంలో క్రాప్ హాలిడేలో అందించే రూ.4 వేలను సీఎం రూ. 10 వేలు చేశారన్నారు. ఇంకా ఎన్నో పథకాలతో వారికి అండగా నిలుస్తున్నారన్నారు. సీతారామాలయం నిర్మాణం కోసం సీజీఎఫ్ నిధుల నుంచి రూ.40 లక్షలు మంజూరు చేయిస్తానని తెలిపారు. సిద్ధం సభను జయప్రదం చేయడాలని కోరారు. ముందుగా సర్పంచ్ చిన్నం సుజాత సురేష్ దంపతులు బొకే అందించి స్వాగతం పలికారు. సంతనూతలపాడు నియోజకవర్గ పరిశీలకులు మోపిదేవి మల్లిఖార్జునరావు, ఏఎంసీ చైర్మన్ మారెళ్ళ బంగారుబాబు, ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, లిడ్‌క్యాప్, శాలివాహన, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్‌ల స్టేట్ డైరెక్టర్‌లు కంచర్ల సుధాకర్, పేరాల చెన్నకేశవులు, శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ కన్నా రాధ, పులిచర్ల పరంధామి రెడ్డి, ఓబుల్ రెడ్డి, పోలినేని కోటేశ్వరరావు, కుమ్మారి సుధాకర్, మద్దిసాని నాగేశ్వరరావు, కోమట్ల త్రినాథ్ రెడ్డి, కుక్కల గోపిరెడ్డి, సుబ్బారావు, వజ్రంబాబు, ఆనంద్, బాలకృష్ణ, పాలేరు నాగేశ్వరరావు, సామ్యేలు, ఉన్నారు.

ప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్



గుండ్లాపల్లి గ్రోత్ సెంటర్‌లో మాట్లాడుతున్న రూరల్ సీఐ టీఎక్స్ అజయ్‌కుమార్

మద్దిపాడు: మండలంలోని గుండ్లాపల్లి గ్రోత్ సెంటర్‌లో గురువారం ఉదయం స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ టీం వారు మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఫ్యాక్టరీలలో పలు కెమికల్స్ సరఫరా చేసే క్రమంలో లీక్ అయితే వెంటనే ఏవిధమైన చర్యలు తీసుకోవాలన్న అంశాలను ప్రదర్శించారు. రూరల్ సీఐ టీఎక్స్ అజయ్‌కుమార్ మాట్లాడుతూ కెమికల్ ఫ్యాక్టరీలలో జరిగే ప్రమాదాలు వాటిని నివారించే విధానం ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలన్నారు. యాజమాన్యం ప్రభుత్వ నిబంధనల మేరకు ఫ్యాక్టరీలలో కచ్చితంగా ప్రమాణాలు పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఫ్యాక్టరీస్ మాక్‌డ్రిల్ నోడల్ ఆఫీసర్ కె. పరమేశ్వరరావు, ఇన్సిడెంట్ కంట్రోల్ కమాండెంట్ ఆర్‌డీఓ విశ్వేశ్వరరావు, ఆసుపత్రి డాక్టర్ ఆనందమోహన ఆసుపత్రి సిబ్బంది, ఎస్ఐ వి. మహేష్, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, ఎన్విరాల్‌మెంటల్ అధికారి భాస్కర వర్మ, ఐలా కమిషనర్ సత్యన్నారాయణ, ఎంపీడీఓ శ్రీహరి, తహసీల్దార్ అనురాధ, విజయవాడ నుంచి ఎస్‌డీఆర్‌ఎఫ్, గ్లోసెల్, కెవిస్, జేసీ బయోటెక్ ఫ్యాక్టరీ భగీరత, ఐఓసీఎల్, బీపీ సీల్, హెచ్‌పీసీఎల్, ఐటీసీ పెరల్ డిస్టలరీస్, ప్రాన్ ఫ్యాక్టరీల ప్రతినిధులు, ఉద్యోగులు పలువురు పాల్గొన్నారు.